[కథానిక]



ఒకటే బోం

శ్రీ వేలూరి శివరామశాస్త్రి
-శతావధాని.-

'నీవు తిని వచ్చినతరువాత నేబోయితిని వత్తును గాని, ముందు నీవేగి తినిరా, చీఁకటిపడినను నాకు భయములేదు'అని అత్త యనెను

అచ్చరవయినను పిశాచముగాఁ జేసివైచు కోక కట్టుకొని కూర్చున్న కోడలొక్క నిమిషమాలోచించి—'కాదు కాదు, మీరే ముందు వెళ్ళవలయును, మీరు వచ్చినతరువాతనే నేను' అని యనెను

'మానమును మరియాదయు ఎక్కువవారికిఁ గాని మముబోఁటి తక్కువవారికిఁ గావమ్మా! కాఁబట్టి ఆ సంగతి వదలిపెట్టు! నీకు మధ్యాహ్నముకూడ కూడులేదు పైఁగా చిన్నదానవు! చీఁకటిలో ఆ గుంపులో త్రోసికొనివచ్చుటయు ప్రమాదము' అని అత్త యనెను

'మానమును మరియాదయును, గాలియు, నీళ్లయంటివి వత్తా! తండ్రియును, కొడుకును తిని పదకొండు గంటలకే నాగరాజుగారి యింటికి వెళ్లిరిగదా! మీకు మాత్రము మధ్యాహ్నము కూడేది? కాఁబట్టి ముందర మీరే వెళ్లి రండు, తరువాతనే నేను వెళ్లుదును చీఁకటియనియు, గుంపనియు నాకొక దయ్యము చూపితిరి దయ్యములు నన్నుఁ జూచి పాఱిపోవును' అని కోడలనెను

'కాదమ్మా! నీవు పచ్చపసుపు పోసినటులు, మెఱుపులు ముద్దచేసినటు లుందువు నీకు దృష్టి తగులునమ్మా! మఱి చెప్పను'

'మీ మాటయే నిజమగుఁగాక! మెఱుపుల ముట్టినచో షాక్ తగులునత్తా! దానికేమిగాని ముందు మీదే వంతు'

కోడలు మిగుల వినయవిధేయతలు కలది అత్తమాట కెన్నఁడు నెదురాడి యెఱుఁగదు ఆడుచో, మఱి వింధ్యపర్వతమే ఈ సంగతి ఆ యత్తకు తెలియును కాఁబట్టి యిఁక లాభము లేదనుకొని అత్త తన అతుకులబొంత విడిచి అటకమీఁది చీర తీసి కట్టుకొని నాగరాజుగారి సత్రమునకు వెళ్లెను

ఆ బస్తీలో నెటు చూచినను నాగరాజు పేరే నాగరాజు-ఆసుపత్రి! నాగరాజు అనాథ శరణాలయము! నాగరాజు దేవాలయము! నాగరాజు కాలేజి! నాగరాజు సత్రము! నాగరాజు కొళాయి! నాగరాజువీధి!—ఛీ!, వీది రేమి కర్మము? ఇఁక ఆ బస్తీబస్తీ నాగరాజపురమై పోవునని అనుకొందును

నాగరాజిపుడు పేదవారికి జావపోయుటకొక సత్ర మారంభించెను ప్రతిదినము సాయంకాల మాఱుగంటల కారంభము, పదిగంటలకు భరతవాక్యము కష్టపడి సంపాదించుకొనువారు గూడ నిటఁ దినమరఁగి సోమరు లయిపోదురను సముద్దేశముతోడనే యిపు డతఁడు నూకలజావ పోయుట కేర్పాటొనరించెను కష్టపడి సంపాదించుకొనఁగలవారికి నూకలజావ తినుట అవమానమని అతని ఉద్దేశము సోమరితనమును అవమానమును అన్నదమ్ము లని యతఁ డెఱుఁగక పోవచ్చును

రోడ్డుల కిరుప్రక్కలనున్న మురికికాలువల నీరు తగులకు డ జను ల కడు జాగరూకతతోఁ గూర్చుండిరి దుమ్ము లేవకుండ రోడ్లమీఁద నీరు కొట్టిరి నాగరాజు అండ్ సన్స్ వారి బియ్యపు మరయందును, పిండిమరయందును, నూనె మరయందును, పంచదార మరయందును, పనిచేయువారెందఱో వచ్చి విస్తళ్లు వేయుచొచ్చిరి నాగరాజును, అతనికొడుకు గంగరాజును బంతుల వెంటఁ దిరుగుచు అజమాయిషీ చేయుచుండిరి కొందరు పచ్చళ్ళు మఱికొందఱు కూరయు వేసికొనుచుఁ బోవుచుండిరి తరువాత నూకలజావ వచ్చెను అది పేరునకే జావకాని తినుటకు ముద్దకట్టుగనే యుండెను

[కథకుడు]

దరిద్రనారాయణు లందఱును, దంతయంత్రములు విప్పిరి. 'ఇఁక నొక యేడాదివఱకును తిండిలేక చావము' అను ధైర్యము వారి మొగములలోఁ గనఁబడుచుండెను శ్రద్ధావారందఱును నాగరాజును చూడవలయుననియు, కుటివాంఛ్రదందఱును నాగరాజు మూఁగలికి పరువెత్తి జేపెట్టవలయు ననియుఁ దలఁచుచుండిరి అంగవైకల్యము లేనివారందఱును నాగరాజును, అతని కుమారుఁడును తమ నడుమనుండి పోవుచుండఁగా తలలు వంచుకొనుచుండిరి

తన యింటిచుట్టును నలువైపులనున్న రోడ్లనడుమ నడచుచు, ఈ దరిద్రనారాయణులఁ జూచుచున్న నాగరాజు హృదయము బరువెక్కను శిల్పస పదతో, రసపుగనుని దెలుపు తన పాలరాతి మేడచుట్టును కూరుచున్న యీ జీవచ్ఛవములను జూచుచున్న నాగరాజునకు, సృష్టిచేయు బ్రహ్మకే విశ్వాసము నిండ శవములు కనిపించుచో నెటులుండునో యటులుండెను

అతఁడు వడివడిగా ఆ రోడ్డునాఁటి యెడమవైపు రోడ్డుమీఁదికిఁ దిరిగెను

అచట బంతు లన్నియు పూలమొక్కలంపాతినచదముగా నుండెను అతని కంటికిఁ గొంచెము శాంతిదొరకెను నడచుచు నడచుచున్నవాఁ డచట నాఁగి యచటఁ గూరుచున్నవారి నందఱను పరికించెను. పలువురు తన మిల్లులలో పని బాగులవారే 'వీరుఁగూడ నిచటి కేల వచ్చిరి?'అని యతఁ డనుకొనెను ఇఁక నిలిచినచో బాగుండదు, వా రందఱు తాఁడువాండ్రు! అతఁడు మెలమెల్లగా పదియడుగులు నడచెను. అచట వింతతోడను వెగటుతోడను అతఁ డాఁగిపోయెను—మాతరమ్మ! ప్రతిదినమును తనయింటికి పాలుతెచ్చియిచ్చున, బియ్యపు మరలో కూలిఁది!

మాతరమ్మ జావముద్ద తినుచున్నది! అతఁ డాచి చూచెను మాతరమ్మయుఁ జూచెను. ఆమెలో నెక్కడేని యేమాత్రమేని సదియము లేదు తన వాక్కును తాను వృథాచేయకుండ వినియోగించుకొనుచున్న చందముగా తినుచు లోలోపల నాగరాజునకు మ్రొక్కుచున్నది. నాగరాజు కొడుకును బిలిచి సరిగా వినియోగము చేయింపుమని చెప్పి మేడలోనికి వెళ్ళిపోయెను

'అప్పుడే వచ్చితిరేమి? దరిద్రనారాయణ సేవ సమాప్తమా?' యని యతనిభార్య యోగమాయ ప్రశ్నించెను

'ఇది సేవకాదు, పరీక్ష'

'నారాయణునికి పరీక్షయా?'

'ఆఁ, దరిద్రనారాయణ పరీక్ష ఈగుంపులో మన మిలుల పనివాండ్లుకూడ పలువురు దూరిరి. వారి కేమి రోగము? వారిలో నొకొక్కయాఁడు దెటువంటి యెటువంటి చీర కట్టుకొని వచ్చినదో యొకపరి చూడు! వైస్రాయివిందుకు వచ్చినట్లు! మాతరమ్మయు వచ్చినది! నీవుకూడ అంత విలువగల కోక కట్టవు నీ వపుడో అట్టి కోక కట్టినటులు గుఱుతు?

యోగమాయ కొంచెము సిగ్గుపడి యిటులనెను—'సరి సరి మాతరమ్మయు నామెకోడలు జయయు, ప్రతిదినమును మిలుకు వచ్చుచు దగ్గఱ ఉండి పాలుపిండించి మనకుఁ దెత్తురు ఒకనాఁడు నేనే పాలగిన్నె తీసికొనవలసి వచ్చెను ఆమెను చూతునుగదా గుడ్డలమ్మ! బీరువా తీయఁగనే ఒక చీర కనఁబడెను అది కట్టించి ఆమె నపుడు మిల్లుకు పంపితిని వాండ్లు చాలా మంచివాండ్లు!'

'మంచి-ండ్లగుచో నిక్కడి కేలవత్తురు? పేదలకు సత్రముగాని వీరికా? వీరికి మనము జీతము లిచ్చుట లేదా?'

'ఏ మిచ్చుచున్నారు?'

'నాకు గుఱుతా? గుమాస్తా నడుగు'

'మీ రిచ్చునది తమకుఁ జాలినచో మాతరమ్మ వచ్చినను సత్రమునకు రాదు'

'ఆఁడువాండ్రమీఁద నీ కభిమానము'

'ఒకవేళ నున్నచో అది మీ రనుకొనినటులు తప్పు కాదుగాని, మీరిచ్చుజీతము వారి కుటుంబమునకుఁ జాలదు అది యటు లుండుఁగాక నాకుఁగూడ మీ సత్తరువున వారితోపాటు తినిరావలయు నని సంకల్పము కలుగుచున్నది'

'ఏమేమి?'

'ఇపు డొకఁడీ దరిద్రులకుఁ బ్రతినిధిగా మోఁకాలుదిగని కోల్లాయ కట్టుకొనుచుండఁగా నే నొకయేఁడాదిపాటు దరిద్రుల దుఃఖ మెంతయో కనుఁగొనుటకు నూకలకూడు తినఁ జాలనా? అదియుఁగాక కాయకష్ట మొనరించి మన సంపదలోఁ గొంతకుఁ గానున్నను గొంతకు కారణమైన మన యీ కూలివాండ్ర తరువాతనే యీ దరిద్రులు, మన గుమాస్తాల తరువాతనే ఈ దరిద్రులు మన యింజనీయరుల తరువాతనే యీ దరిద్రులు'

హేతుపూర్ణమైన యీ వాక్ప్రవాహపు టురవడికి నాగరాజు మనస్సుచాల దవ్వు కొట్టుకొని పోయెను

సరిగా ఆ సమయమునకు మాతరమ్మ వారి ముందరికివచ్చి కొంచెము వెనుకకుఁ దగ్గి తలుపు చాటున నిలువఁబడెను

నాగరాజు కొంచెము బిడియపడి మేడమీఁదికి పోఁబోయి గదిలోనికి మరలెను

'కోడలిని దీసికొనిరాకుండ నీ వొక్కతెవే వచ్చితివేమి?' అని యోగమాయ అడిగెను 'చీర్ ర్—'అని ఆఁగిపోయి కొంచెము సిగ్గుపడి వేదన ననుభవించి మాతరమ్మ మరల నందుకొని- 'మే మిరువురమును వచ్చుచో నింటికా పెవరు? నేను వెళ్లుచునే పంపెదను దానికి మధ్యాహ్నముకూడ కూడులే దమ్మా' అని యనెను

'సరి నాకుఁ గనఁబడిపొమ్మ'ని చెప్పు?

'నేను చెప్పనక్కఱలేదు, దానికిఁ దెలియును' అనుచు మాతరమ్మ వడివడిగా వెళ్లిపోయెను

మాతరమ్మ వెళ్లిన గంట తరువాత కోడలు జయ ఏ రోడ్డుమూలనో కూర్చుండి ఆఁకలి పోఁగొట్టుకొని కలకలలాడుచు యోగమాయ యెదుటకివచ్చి దండముపెట్టి నిలువఁబడెను

'గదిలో మీ బాబుగారున్నారు, ముందు వారికి దణ్ణము పెట్టవలెను' అని యోగమాయ అనెను

జయ నోరు కఱచుకొని, తెఱచిన గుమ్మము ముందు వంగి నమస్కరించుచుండఁగా నాగరాజు వచ్చి చూచెను—మరల నదే చీర! మాతరమ్మ కట్టుకొనినదే!

అతని నోరినుండి గబగబ ఈ మాటలు దొరలెను—'ఇట్టి చీరలు మీయింట నెన్ని కలవు?'

జయ భయపడెను అత్తగారు చావనయిరి చచ్చునుగాని దొంగతనము చేయ దని జయకును దెలియును అంత నామె భయము తొలఁగెను పిదప ఇటులనెను—'అమ్మగారు పది రోజుల క్రింద మా యత్తగారికీ కోక ఇచ్చిరి, అదే అతుకయముగా నున్నది"

'మీ రిరువురును గలిసిరాక నీవు వెనుక వచ్చితివేమి?'

జయకు నవ్వును దుఃఖమును వచ్చెను 'అయ్యా, నే నిపుడు తమ సన్నిధానములో మనవి చేసికొనిన దదే అందులకనియే మే మిరువురమును మిల్లు పనిలోనికి రాఁజాలకున్నాము ఆమె యొకరోజునను నే నొకరోజునను వచ్చుచుందుము! అందువల్ల మా కొకపూఁటనే తిండి. మా యిరువురును కలిసి ఇదొకటే చీర!

"అత్త తన అతుకులబొంత విడిచి అటకమీఁది చీర తీసి కట్టుకొని.."